విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

బుధవారం 8 అక్టోబరు, 2025 | 4 పేజీలు

కరేడు రైతులతో కలెక్టర్ భేటీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కందుకూరుసబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ హిమ వంశీతో కలిసి కరేడ్ వద్ద నిర్మితమవుతున్న ఇండోసోల్ పరిశ్రమకు సంబంధించి భూములు ఇచ్చిన రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పర పాలెం, రామకృష్ణాపురం, ఉలవపాడు, చేవూరు, రావూరు, కరేడు పలువురు రైతులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పైఅధి కారుల దృష్టికి తీసుకుని వెళ్లి అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయి నేగోసియేషన్ కమిటీ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ఎంతమేర నగదు చెల్లించవలసిందో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఐఐసి, జడ్ యంరాజ శేఖర్, జియం శివకుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

రాజ్యాంగ నిర్మాతకు ఘోర పరాభవం

అంబేద్కర్ విగ్రహం ముఖానికి బురద పులిమిన ఆగంతకులు



22

విశాలాంధ్ర-చిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయితీ చెంచు లక్ష్మీపురంలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత, దళితజన బాంధవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముఖానికి గుర్తుతెలియని ఆగంతకులు సోమవారం రాత్రి బురద పులిమారు. మంగళవారం అది గమనించిన దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ భారత దేశ కీర్తి ప్రతిష్టలను పతాక స్థాయికి చేర్చిన భారత రాజ్యాంగ నిర్మాత ముఖానికి బురద పులమడం హేయమైన చర్యగా అభివర్ణిస్తూ దుశ్చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని చిట్రగుంట ఎస్ ఐ నక్క ప్రభాకర్ కు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన విగ్రహాన్ని శుభ్రం చేయించి దళిత నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం జరిపించారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు విగ్రహం పరిసరాలలో నిఘా నేత్రాలు కూడా ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు పై కార్యక్రమంలో ఏసిపోగు జయరాజు,బోగిరి ప్రభాకర్, వినయ్, యోహాను, ఆరోగ్యస్వామి మరియు దళిత నాయకులుతదితరులు పాల్గొన్నారు.

చీఫ్ జస్టిస్‌పై దాడిని ముక్తకంఠంతో ఖండించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచీఫ్ జస్టిస్ గవాయి పై మతోన్మాద వైఖరితో దాడికి యత్నించడం భారత రాజ్యాంగ స్ఫూర్తిపై, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే వ్యవస్థపై దాడి చేయడమేనని అరిగెల సాయి అన్నారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా భారత దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మూకలు సృష్టిస్తున్న మారణ హోమం పరాకాష్ట స్థాయికి చేరుకున్నదని ఈ ఘటన తెలియపరుస్తున్నదని అన్నారు. సనాతన ధర్మం పరిరక్షణ పేరుతో దేశంలో అనేక మారణ హోమాలు సృష్టిస్తున్నారని రాజకీయ లబ్ధిని పొందేందుకు మతాన్ని సున్నితమైన అంశాల్ని రెచ్చగొడుతూ ప్రజలలో చీలిక విభజనలు తెచ్చేందుకు నిరంతరం సృష్టిస్తున్నారని అన్నారు. విభిన్న మతాలు విభిన్న సంస్కృతులు సంప్రదాయాల కలయికతో భిన్నత్వంలో ఏకత్వం సాధించి ప్రపంచంలో అనేక దేశాలకు భారతదేశంస్ఫూర్తిగా నిలిచిందని సాయి అన్నారు భారత రాజ్యాంగం కూడా ఇదే అదే రకమైన స్ఫూర్తిని ప్రతిబింబించిందని అన్నారు. నేడు భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ మూకలు పేట్రేగి పోతున్నాయని అన్నారు. భారత ప్రజలు ప్రజాస్వామిక వాదులు లౌకికవాదులు ముక్తకంఠంతో చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండించాలని కోరారు మతోన్మాదులు చేస్తున్న ప్రయత్నాలను ప్రజల ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.

వెంకయ్య స్వామి ఆలయ నిర్వాహకునిపై కేసులు పెట్టడం విచారకరం

విశాలాంధ్ర-ముత్తుకూరు: వెంకయ్య స్వామి ఆలయ నిర్వహణకై హైకోర్టు నిర్మించిన సుబ్రహ్మణ్యం పై వెంకయ్య స్వామి కుటుంబీకులు కేసులు పెట్టడం విచారకరమని బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీపారెడ్డి వంశీధర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వెంకటాచలం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఆలయ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేసి అక్కడ సమస్యలను అనేకం పరిష్కరించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన పదవీ విరమణ చేశాక హైకోర్టు ఉత్తర్వుల మేరకు గొలగమూడి అర్హకులుగా, ఆలయ అభివృద్ధి కోసం నియమించడం జరిగింది. 1970 నుంచి ప్రతి శనివారం రాత్రి గొలగమూడిలో బస్సు చేసి ఆదివారం ఉదయం భక్తులు వెళ్లే వారన్నారు. 1983లో వెంకయ్య స్వామి మరణించడం మరణించాక మూడు రోజులపాటు ఆయన శరీరానికి వైద్య పరీక్షలు నిర్వహించి మరణించాడు అని నిర్ధారణ చేయడంతో ఆయన మృతదేహాన్ని ఖననం చేయడం జరిగిందన్నారు. ఆనాడు బంధువులు ఎవరు రాలేదని, ప్రస్తుతం ఆలయం భక్తులు ఇచ్చే విరాళాలతోనూ నిర్వహించడం జరుగుతుందన్నారు. గొలగమూడి వెంకయ్య స్వామి ఆలయం భక్తుల విరాళాలతోనే అభిరుచింది అన్నారు. భక్తులు ఇచ్చే కానుకలతో పేద విద్యార్థులను చదివించేందుకు ఎల్కేజీ నుండి ఇంటర్మీడియట్ వరకు గురుకుల పాఠశాల కూడా ఆలయ నిర్వహణ జరుగుతుందన్నారు. అలాగే సుమారు 90 వసతిగృహాలను యాత్రికుల కోసం భక్తులు ఇచ్చిన విరాళాలతోటే నిర్మించి వాటి మీద వచ్చే ఆదాయాన్ని కూడా ఆలయాల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారన్నారు. అలాగే నిత్య అన్నదాన పథకానికి నిరంతరం అనదానం చేయడంతో పాటు అవసరమైనటువంటి శాశ్వత భవనం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కోసం సుబ్రహ్మణ్యం కృషి చేస్తుంటే అలాంటి వ్యక్తి నిధులు దుర్వినియోగం చేస్తారంటూ వెంకయ్య స్వామి బంధువులు ఆరోపించడం తగదన్నారు. అవసరమైతే బంధువులు కూడా ఆలయ అభివృద్ధిలో తమ వంతు పాత్ర వహించాల్సి ఉండాలని సుబ్రమణ్యం పై అసత్య ఆరోపణ చేయటం తగదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి హసనాపురం శ్రీనివాసుల యాదవ్, బిజెపి నాయకులు కుంచం శ్రీనివాసులు, ఆరు మూల మురళి, నరేష్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చేతుల మీదుగా

అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ఆత్మకూరు : విజయవాడలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డుల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ గంగా ప్రసాద్,చైర్ పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, అవార్డు అందుకున్నారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆత్మకూరు మున్సిపాలిటీకి అవార్డు రావడం ఎంతో గర్వించదగిన విషయమని, అంతేకాక ఆత్మకూరు మున్సిపాలిటీని రాష్ట్ర స్థాయికి తెలియజేసినందుకు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ కు, ఆత్మకూరు ప్రజలు, మరియు రాజకీయ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

నిబంధనలకు విరుద్ధంగా ఆలయ సమీపంలో బార్ అండ్ రెస్టారెంట్

విశాలాంధ్ర-కావలి: నిర్మాణానికి భవననిర్మాణ అనుమతి 'దొంగ సర్టిఫికెట్ తెచ్చుకుని నిర్మాణం కొనసాగించడాన్ని వెంటనే ఆపేయాలి ప్రజాసమస్యల పరిష్కార వేదిక లో ఆర్డీఓ కి వినతి పత్రం ఇచ్చి కావలి ఉమెన్ ఫోర్స్ కావలి, ట్రంక్ రోడ్డు లో పుల్లారెడ్డి నగర్ నివాసస్థలాలకు చేరువలో సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద అనేక విద్యాసంస్థలకు సమీపంలో రేకుల షెడ్డు నిర్మాణానికి అన్నట్లు దొంగ సర్టిఫికెట్ ను ఫ్లెక్సీ గా తగిలించి ,బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటుకై ఒక విశాల భవనాన్ని నిర్మిస్తున్నారు .పుల్లారెడ్డి నగర్ వాసులు . ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో. సత్యనారాయణ స్వామి ఆలయం పూజారి , ఇతర కమిటీ సభ్యులు కావలి ఉమెన్ ఫోర్స్ ఇతర నేతలు పలుసార్లు నిరసన కార్యక్రమాలు

లోపలి పేజీలలో....

ఏంది జగనన్నా..మీ నోటి వెంటనీతిసూక్తులా...? ఎమ్మెల్యే సోమిరెడ్డి ..4లో

అక్రమ వసూళ్ల కోసం ఆధార్ కేంద్రాలా:ఎంపీడీవో .3లో

సుప్రీంకోర్టు ఘటనపై విధులు బహిష్కరించి నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-ఆత్మకూరు : భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయి పై ఓ లాయర్ దాడికి నిరసనగా ఆత్మకూరు బార్ అసోసియేషన్ సభ్యులు తమ విధులు బహిష్కరించి నిరసన తెలియపరిచారు. కోర్టు నుండి ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి విగ్రహం ఎదుట నిరసన తెలియపరిచారు. భారతదేశ ప్రతిష్టమైన న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు న్యాయమూర్తిపైనే ఓ లాయర్ వ్యక్తిగత కక్షతో పాదరక్షలు విసరడం దేశ న్యాయ వ్యవస్థ పై దాడిగా తెలుపుతూ దీనిని తీవ్ర ఖండిస్తున్నామని నిరసన తెలియపరిచిన లాయర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు లాయర్ల అసోసియేషన్ అధ్యక్షులు సిరాజుద్దీన్, సీనియర్ న్యాయవాది ఎల్వి రమణయ్య, శేషారెడ్డి, నజీర్, నంద ఓబులేసు, తిరుపతమ్మ, మధు తదితరులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా నిరసనలో ప్రజా సంఘాలు పాల్గొన్నాయి.

బీపీ షుగర్ వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-మనుబోలు: బిపి షుగర్ వ్యాధులపై అవగాహన కల్పించామని మనుబోలు పీహెచ్సీ ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ లావణ్య తెలిపారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఆశా డే సందర్భంగా ఏఎన్ఎం ఎంఎల్హెచ్పి ఆశ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అమరావతి నుంచి వచ్చిన అజెండాను చదివి వినిపించారు. తగిన సూచనలను సలహాలను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ షుగర్ వ్యాధి ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తున్నా మన్నారు.ఎక్కువగా కూరగాయలు తక్కువటిని ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం తప్పనిసరిగా తగిన వ్యాయామం చేయాలన్నారు. రెండు పూటలా వాకింగ్ చేస్తే ఇంకా మంచిదన్నారు. అప్పుడే ఇన్సులిన్ లెవెల్స్ సక్రమంగా ఉంటాయన్నారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాన్ని తీసుకుని వెళ్లి క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ జయలక్ష్మి, సి హెచ్ ఓ రాజయ్య, హెల్త్ సూపర్వైజర్ వెంకట రమణయ్య, హెల్త్ అసిస్టెంట్లు చంద్రశేఖర్ ,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాడులో వన్యప్రాణి వారోత్సవాలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రంలోని జడ్.పి. హెచ్.ఎస్ హైస్కూల్ నందు ఫారెస్ట్ అధికారులు 71వ వన్యప్రాణి వారోత్సవాలను ఫారెస్ట్ అధికారులు మంగళవారం నిర్వహించారు. వన్యప్రాణి సంరక్షణ జీవరాసి కి ఎంతో ఉపయోగకరమని అడవుల పెరుగుదల జీవరాసికి, మానవ మనుగడకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని అన్నారు.ఈ సందర్భంగా రాజుపాలెం రేంజ్ ఫారెస్ట్ అధికారి రవీంద్రబాబు మాట్లాడుతూ వన్యప్రాణులు ఇతర జీవరాశి పూర్తి మనుగడలో ఉంటేనే మనిషికి స్వచ్ఛమైన గాలి, నీరు అందుతుందని తెలిపారు. ఇతర జీవుల మనుగడపై మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం నిత్యం గుర్తుంచుకోవాలని సూచించారు. పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. వన్యప్రాణుల రక్షణ అనేది జీవన విధానంలో భాగం కావాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు బంగారం లాంటి పర్యావరణాన్ని అందించాలంటే చిన్నప్పటి నుంచే ప్రతి విద్యార్థి కి ప్రకృతి ప్రాధాన్యం, పర్యావరణ అవసరాలను తెలియజేయాలని అన్నారు. పర్యావరణాన్ని కాపాడాలంటే తమ వంతుగా మొక్కల పెంపకం జీవన విధానంలో భాగం కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, హై స్కూల్ సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ గ్రామోత్సవం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు కోదండ రామాపురం దేవాంగుల వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. రంగు రంగు విద్యుత్ దీపాలు బాణాసంచా వెలుగులలో పోలేరమ్మ అమ్మవారు భక్తులందరికీ దర్శనమిచ్చింది. అమ్మవారి దేవస్థానం వద్ద నవావరణ పూజ దేవి ఖడ్గమాలార్చన కుంకుమార్చన నిర్వహించి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అమ్మవారు ఊరేగింపు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గందల్ల కృష్ణయ్య అన్నపూర్ణమ్మ వ్యవహరించారు. అమ్మవారి లడ్డును పొట్టి నాగేంద్ర 40 వేల రూపాయలకు పరిమళ సురేష్ అమ్మవారి పట్టుచీరను 21,000కి చల్లా వెంకటేశ్వర్లు డబ్బులు17వేల రూపాయలకు దక్కించుకు న్నారు. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించే భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

ఐఏఎస్ అధికారులకు ఆదర్శప్రాయుడు ఎస్ ఆర్ శంకరన్

విశాలాంధ్ర-కావలి: పీడిత ప్రజల పక్షపాతి ఐఏఎస్ అధికారులకు ఆదర్శప్రాయుడు ఎస్సార్ శంకరన్నని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు ఎస్ ఆర్ శంకరన్ 15 వర్ధంతి సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ శంకరన్ తమిళనాడు రాష్ట్రంలో తంజావూర్ లో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి ఐఏఎస్ అధికారిగా నెల్లూరు జిల్లా కలెక్టర్ గా ఆంధ్ర రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా త్రిపుర రాష్ట్రానికి ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసి నీతి నిజాయితీగా అవినీతికి తావు లేకుండా స్వచ్ఛమైన పరిపాలన అందించి ఐఏఎస్ లకి ఆదర్శప్రాయంగా జీవితాంతం జీవించిన ధన్యజీవి . 07.అక్టోబర్ 2010 న మరణించినారు ఆయన ఒక్క సంవత్సరంలోనే 127 జీవోలను తెచ్చిన గొప్ప మహనీయుడు దళిత గిరిజన జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప అధికారి అని తెలిపారు. 1976 లో వెట్టి చాకిరి నిర్మూలన చట్టాన్ని తెచ్చిన గొప్ప పరిపాలన దక్షుడు నిరాడంబరంగా జీవిస్తూ స్వార్థం అనేది తెలియకుండా జీవితాంతం జీవిస్తూ ఎంతోమందికి ఆదర్శవంతంగా చూపించినారు అని తెలిపినారు ఎస్సార్ శంకరన్న కి శ్రద్ధాంజలి ఘటించి వారు ఆశించిన ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి ఐఏఎస్ అధికారులు ప్రజాప్రతినిధులు పౌర సమస్యలు నిరంతరం కృషి చేయాలన్నారు.

వైసీపీ ముఖ్య నేతలతో బుర్రా భేటీ

విశాలాంధ్ర-కందుకూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై పార్టీ ముఖ్యనేతలతో స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి అన్ని వర్గాల ప్రజలకు పార్టీని చేరువ చేయాలన్నారు. గ్రామ వార్డు స్థాయిలో అన్ని విభాగాల నిర్మాణం పూర్తి చేసి ప్రజల వద్దకు పార్టీ అనే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ 15 నెలల కాలంలో మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి కార్యక్రమం నియోజకవర్గంలో సంపూర్ణంగా అమలు చేయడం జరిగినదని జిల్లాలో కార్యక్రమాల్లో కార్యకర్తలను, నాయకులను భాగం చేసి పార్టీ బలోపేతంలో కూడా ముందు ఉన్నామని అదేవిధంగా స్థానికంగా కూడా పార్టీ నిర్మాణం పూర్తి చేసి రాబోయే అన్ని రకాల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ముఖ్య నాయకులతో సమాలోచన చేశారు. ఒత్తిడిలకు కూటమి పెట్టే భయాలకు లోను కాకుండా నిలబడి పార్టీ నిర్మాణంలో పాలుపంచుకుంటూ బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు,తోకల కొండయ్య,రావులకొల్లు బ్రహ్మానందం ,కె.సాంబ శివరాజు ,గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, పాశం కొండయ్య అనుమోలు లక్ష్మీ నరసింహ, నోటి వెంకటేశ్వర్ల రెడ్డి ,నన్నం పోతురాజు ,షేక్ రఫీ ,వేలిచెర్ల ధన కోటి ,చీమల వెంకటరాజా, ఉచ్చులూరి రవీంద్ర, బిల్లా రమణయ్య, పెన్నా కృష్ణయ్య కాపులూరి కృష్ణ, నగళ్ళ నారయ్య, అప్పనబోయిన రాజేష్ ,గేరా మనోహర్ ,ఉప్పుటూరి నాగేశ్వర రావు, యారమల నాగభూషణం, తుళ్లూరు ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి ,పులి రమేష్, కట్టా హనుమంతరావు, గుత్తా గోపి, ఇరపని అంజయ్య,షేక్ రహీమ్, తల్లపునేని గోపి, యద్దల మాధవరెడ్డి, కానాల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో బిజెపి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర:-మను బోలు: మండల కేంద్రమైన మనుబోలులో బిజెపి కార్యాల యం త్వరలో అట్టహాసంగా ప్రారంభిం చనున్నామని బిజెపి మండల అధ్యక్షుడు వాసిరెడ్డి రామిరెడ్డి పేర్కొ న్నారు. స్థానిక కోదండరాంపురం లోని న్యూ బిల్డింగులు కార్యాలయ ప్రారంభం జిల్లా నేతలచే ప్రారంభించి బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించను న్నామని పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో పార్టీ అధిష్టానం బాధ్యత అప్ప చెప్పిందని బాధ్యతను సక్రమంగా నిర్వహించేందుకు సాయి శక్తుల తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా మండల వ్యాప్తంగా సమస్యలపై వచ్చే ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఇకనుంచి ప్రతి బిజెపి కార్యకర్త, నాయకుడు పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే కాకుండా పార్టీ మరింత బలోపేతానికి కృషి చేయడం జరుగు తుందని దీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగురుతోందని ఆశా భావం వ్యక్తం చేశారు. వడ్లపూడి నుండి కోలను కుదురు వరకు ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు పోవడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా మాజీ మండల అధ్య క్షులు సహకారాలు తమకు అవసరమని కోరారు. యువతకు పార్టీలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం వేడుకగా చేసేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు.

న్యాయమూర్తిపై దాడి దారుణం

విశాలాంధ్ర-కావలి: కావలి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది షూ విసరడం దారుణమని న్యాయవ్యవస్థని బెదిరించడ మేనని కావలి నియోజకవర్గ సహాయ కార్యదర్శి దమ్ము దర్గా బాబు తీవ్రంగా ఖండించారు ఒక ప్రకటనలో తెలిపారు అట్టడుగు వర్గాల ప్రజల వ్యక్తి ఎంతటి ఉన్నత న్యాయస్థానంలో ఉన్న కుల వివక్ష వెంటాడుతుందని అనడానికి ప్రధాన న్యాయమూర్తి పై దాడి నిదర్శనమని అన్నారు అనాగరికుడు చదువుకున్న నిరక్ష రాక్షుడు న్యాయవాది ఇలాంటి అఘాయి త్యానికి పాల్పడడం దుర్మార్గమన్నారు.

ఆలయ సమీపంలో ....

(మొదటి పేజి తరువాయి) నిర్వహించారు నెల్లూరు జిల్లా కలెక్టర్ ని 'ప్రజాసమస్యల పరిష్కార వేదిక ' లో కలిసి బార్ అండ్ రెస్టారెంట్ ను ఆపెయ్యాలని మొరపెట్టుకున్నారు ఇటీవల ఆ భవన నిర్మాణ యాజమాన్యం కావలి, మున్సిపాలిటీ నుండి రేకుల షెడ్డు నిర్మాణానికి అన్నట్లు అనుమతి దొడ్డిదారిలో తెచ్చుకుని ఫ్లెక్స్ తగిలించి బార్ నిర్మాణాన్ని కొనసాగించడాన్ని కావలి ఉమెన్ ఫోర్స్ తీవ్రంగా ఖండిస్తూ ' ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కావలి, ఆర్డీఓ ని కలసి . నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న' బార్ అండ్ రెస్టారెంట్ ' ను ఆపేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని అందజేయడం జరిగింది ఆయన ఫోన్ చేసి మునిసిపల్ అధికారులతో మాట్లా డగా అది ఒకల షెడ్డు నిర్మాణానికి ఇచ్చిన అనుమతి అని చెప్పారు. ఈ విషయమై ముఖ్యమంత్రి, హొమ్ మినిస్టర్ కి కూడా వినతి పత్రాలు పంపడానికి కావలి ఉమెన్ ఫోర్స్. సి. శారద, విశ్రాంత ప్రధానోపా ధ్యాయిని, సామాజిక – మహిళా కార్యకర్త, కన్వీనర్ ...తెలియజేశారు.

IN THE COURT OF XIV ASST CITY CIVIL COURT AT CHENNAI
I.A.No. 1 / 2021
IN O.S No: 3569 / 2011

South Andhra Luthern Church, A Society registered under the Societies Registration Act represented By its Secretary, Mr.Dasari John Sundaram ...Petitioner/Plaintiff

-Vs-

Mr. Yagani Adam Moses (Deceased), S/o. Jesudoss, and Others ..Respondents/Defendants

Notice to the Respondent No.3 /Defendant No.3

Mr. Kaluva Balashankara Reddy, D-10, 212/41, Gandhi Nagar, Buchi Reddy Palayam Village, Post & Mandal, S.P.S.R. Nellore District, Andhra Pradesh-524 305

Please take notice that the above Application came up for hearing on 10.9.2025 and the Hon'ble Court has ordered Paper Publication for the 3 rd Respondent. Please note that the next hearing date is on 15.10.2025. Please be present either in person or through your counsel on the next hearing date failing which the matter will be decided in your absence.

Dated at Chennai this the 07th day of October, 2025

S.RAJMAKESH
(Counsel for Petitioner/Plaintiff)

IN THE COURT OF XIV ASST CITY CIVIL COURT AT CHENNAI
I.A.No. 12 / 2024
IN O.S No: 7306 / 2012

South Andhra Luthern Church, A Society registered under the Societies Registration Act represented By its Secretary, Mr.Dasari John Sundaram ...Petitioner/Plaintiff

-Vs-

Mr. Yagani Adam Moses (Deceased), S/o. Jesudoss, and Others ..Respondents/Defendants

Notice to the Respondent No.3 /Defendant No.3

Mr. Kaluva Balashankara Reddy, D-10, 212/41, Gandhi Nagar, Buchi Reddy Palayam Village, Post & Mandal, S.P.S.R. Nellore District, Andhra Pradesh-524 305

Please take notice that the above Application came up for hearing on 08.09.2025 and the Hon'ble Court has ordered Paper Publication for the 3 rd Respondent. Please note that the next hearing date is on **15.10.2025.** Please be present either in person or through your counsel on the next hearing date failing which the matter will be decided in your absence.

Dated at Chennai this the 07th day of October, 2025

S.RAJMAKESH
(Counsel for Petitioner/Plaintiff)

భద్రకాళమ్మకు తాళిబొట్లు బహూకరణ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరు మండలం మొగళ్లూరు గ్రామం లోని భద్రకాళమ్మ కు మంగళ వారం దాతలు రెండు తాళి బొట్లను బహూకరించారు. అదే గ్రామానికి చెందిన మాలపాటి రాజారెడ్డి, సుకన్య దంపతులు 20 వేల రూపాయల విలువైన రెండు కాసులను బహూకరించారు. ఈ సందర్భంగా పొంగళ్ళు అమ్మవారికి నైవేద్యంగా పెట్టి, అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ అర్చకురాలు ఆవుల కృష్ణమ్మ పూజలు జరిపించారు. ఈ వేడుకలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - పొదలకూరు: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ హుస్సేనమ్మ సూచించారు. పొదలకూరు మండలం మహమ్మదాపురం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశాడే సందర్భంగా మంగళవారం ఆమె సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాలు తక్కువగా ఉండటం వలన డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, సీజనల్ గా వచ్చే వైరల్ ఫీవర్ గురించి ముందుస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో అబేట్ పిచికారి చేయించాలని దోమతెరలు వాడాలన్నారు. క్లోరినేషన్ చేసిన, కాచి చల్లార్చిన తాగునీటిని మాత్రమే వాడాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ఆంజనేయ వర్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ వరలక్ష్మి,ఆరోగ్య పర్యవేక్షకులు మస్తాన్ బి, నరసమ్మ, ఆరోగ్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళ వారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ సహాయకులు మలిశెట్టి రమేష్ బాబు ,జూనియర్ సహాయకులు కె.వి శ్రీనివాస్ కుమార్ ,టైపిస్ట్ సౌఖ్య, ఉపాధి హామీ ఏపీవో సునీల్, ఎంసిఓ వినయ్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో లెక్చరర్ మృతి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉర్దూ లెక్చరర్గా ఉన్న షేక్ అహ్మద్ మొహిద్దీన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉర్దూ లెక్చరర్ గా పనిచేస్తున్న వీరు సెలవపై తమ స్వగ్రామమైన నరసరావుపేటకు వెళ్లారు.నరసరావు పేట గ్రామం నుండి గుంటూరు కు వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరు మృత్యువాత పడ్డారు. తమ కాలేజ్ లెక్చరర్ మరణించిన విషయం తెలిసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద విషాద ఛాయలు అలుముకున్నాయి.ఎంతో సౌమ్యంగా అందరితో నవ్వుతూ సన్నిహితంగా ఉండే తమ లెక్చరర్ చనిపోవడంపై విద్యార్థులు, మరియు ఉపాధ్యాయులు తమ ఆవేదనను వ్యక్తపరిచారు.

గవాయ్‌పై మతోన్మాద దాడిని ఖండిస్తూ నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై మతోన్మాద వైఖరితో దుర్మార్గంగా లాయర్ దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ సెంటర్లో నిరసన ర్యాలీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరూ ముక్తకంఠంతో దాడిని ఖండించాలని,భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, మతోన్మాదం నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు జినాగేశ్వరరావు సూర్యనారాయణ,బీపీ నరసింహ, కత్తిపద్మ, అత్తిమూరు శ్రీనివాసులు, షేక్ రషీద్,ఎం చిరంజీవి పాల్గొన్నారు

అక్రమ వసూళ్ల కోసం ఆధార్ కేంద్రాలా:ఎంపీడీవో

నిలిపివేయాలని ఆదేశం కందుకూరు ఎంపీడీఓ పేరున వసూళ్ల రసీదు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని సచివాలయం -3 నందు ఐ టి డి ఏ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రం రోజురోజుకీ చర్చనీయాంశంగా మారుతుంది అధిక వసూలు చేయడమే కాక వసూలు చేసిన నగదుకు కందుకూరు ఎంపీడీవో కార్యాలయం తరపున నగదు రసీదును వచ్చి వ్యక్తులకు అందజేస్తున్నారు. ఈ విషయమే పలువురు అడగగా మాకు ఏజెన్సీ ఇచ్చిన నిర్వాహకులు దోచుకోమన్నారు దోచుకుని దాచుకోమన్నారు మేము ఎవరికీ సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. పలువురు ఉలవపాడు ఎంపీడీవోకు మరియు మండల జనసేన నాయకులు వక్కలగడ్డ మణికంఠ పవన్ కుమార్ కు సమాచారం అందజేయగా వెంటనే అక్కడికి చేరుకొని రికార్డులు పరిశీలించగా కందుకూరు ఎంపీడీవో కార్యాలయం పేరిట కొన్ని రసీదులు ఉలవపాడు ఎంపీడీవో కార్యాలయం పేరిట మరికొన్ని రసీదులు కనపడటంతో ఆశ్చర్యానికి గురైన వారు వెనువెంటనే ఐటిడిఏ అధికారులకు సమాచారం అందజేసి ప్రజలకు సేవ చేసేందుకు సక్రమమైన నిర్వహణ చేసేందుకు సచివాలయంలో ఉచిత కరెంటు ఏర్పాటు చేసి వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కలిగించి ప్రజలకు సహాయం చేయమని ఏర్పాటు చేస్తే అమాయకపు గిరిజన మరియు ప్రజల వద్ద తప్పుడు రసీదులిచ్చి ఇలా దోచుకోవడం సరైనది కాదు వీరిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టకూడదని వాదించారు. అనంతరం ఆ కేంద్రం యొక్క తాళాలను హ్యాండోవర్ చేసుకొని తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు ఇక్కడ ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని వారిని ఆదేశించారు.ఈ విషయమై జనసేన నాయకులు మాట్లాడుతూ ఈ తప్పుడు రసీదులను తీసుకొని కందుకూరు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఎందుకు ఈ విధంగా వసూలు చేశారని ఇలా వసూలు చేసిన రసీదులకు సమాధానం మీరు చెబుతారా లేక మీ తరపున వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఇలాంటి చర్యలు చేపడుతున్న దొంగ ముఠాను అడ్డుకుంటారా లేదా అని ప్రశ్నిస్తానని వారి ముందే తెగేసి చెప్పారు

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మండలంలో పొంగూరు గ్రామ బీసీ కాలనీలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి బోయ కులస్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.తమ సంఘ నాయకులతో కలిసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రసాద్, శ్రీను, బత్తల సురేష్, నారాయణ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బోర్ రిపేర్‌తో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు కోదండరాంపురంలో కరెంటు కష్టాలు తీర్చాలని అని గతంలో వార్త ప్రత్యేకం కావడంతో అధికారులు స్పందించి, అక్కడ నాలుగు రోజులుగా బోరు చెడిపోయి తాగునీటి సరఫరా నిలిచిపోయిందని తెలుసుకొని బోరుకు మరమ్మతులు చేపట్టారు. దీంతో గత కొన్ని రోజులుగా ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులు తొలగిపోయాయి. మంచినీరు సమృద్ధిగా ఆ ప్రాంత ప్రజలకు అందుతున్నాయని కాలనీ వాసులు తెలిపారు. ముఖ్యంగా పంచాయతీ అధికారులు తమ సమస్యను దృష్టికి తీసుకు వెళ్ళంగానే ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కరించారని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉన్న అధికారులు తమ సమస్యకు పరిష్కారం చూపారని సందర్భంగా తెలిపారు. ఎలాంటి కష్టాలు లేకుండా సమృద్ధిగా తగునీరు అందుతున్నాయని పేర్కొన్నారు.

ఆశ కార్యకర్తల సమావేశం



విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజు ఆషాడే నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి బాలకొండయ్య, నోడల్ ఆఫీసర్ లక్ష్మమ్మ ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు, అనంతరం మాట్లాడుతూ, తల్లిపాల ఆవశ్యకత, ఎన్సీడీ సర్వే, ఫ్రైడే డ్రై డే, వర్షాకాలం అవడంతో త్రాగునీరును కాచి చల్లార్చి తాగాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మొదలైన వాటి గురించి తెలిపారు, ఈ కార్యక్రమంలో, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

లాయర్ల యూనియన్ నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఆల్ ఇండియా లాయర్ల యూనియన్ జిల్లా కోర్టు ముందు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థ గౌరవాన్ని, ప్రజా స్వామ్యాన్ని లౌకికవాదాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అత్యున్నత న్యాయమూర్తి పైన దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి సంఘటనలు దేశానికి మాయని మచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వై విజయ మోహన్ రెడ్డి, దీక్షిత్, కడింపాటి అనిల్ తదితర న్యాయవాద న్యాయవాదులు పాల్గొన్నారు

వాల్మీకి నగర సంకీర్తన

విశాలాంధ్ర-కలువాయి : మహర్షి వాల్మీకి జయంతి సంద ర్భంగా మండల కేంద్రమైన కలువాయిలోని పడమర వీధిలో నిర్మించి ఉన్న సీతారామస్వామి వాల్మీకి దేవాలయం నుండి సాయిబాబా గుడి వరకు నగర సంకీర్తన నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం అన్నదానం చేశారు . ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలను పెంచాలి

విశాలాంధ్ర- వలేటి వారిపాలెం: మంగళవారం వలేటివారిపా లెంలో జరిగిన ఆశా డే సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటీయూ వలేటివారిపాలెం మండల కన్వీనర్ కన్వీనర్ సాదు చెన్నకేశవులు, కో కన్వీనర్ ఎస్.డి.గౌస్ బాషాలు పాల్గొని మాట్లా డారు. సిఐటీయూ నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రం లో జరు గుతున్న సిఐటియు మండల, జిల్లా, అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఆశాల సమస్యలపై వలేటివారి పా లెం పిహెచ్‌సి శివరామయ్యకు వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్ర మం లో ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటీయూ) నాయకులు నాయ కులు జి. ఆదిలక్ష్మి, ఎల్ పద్మ,జి. చంద్రకుమారి, పి.లక్ష్మి రాజ్యం తోపాటు, వలేటివారిపాలెం పిహెచ్‌సిలోని ఆశా వర్కర్లందరూ పాల్గొన్నారు.

ఏంది జగనన్నా..మీ నోటి వెంటనీతిసూక్తులా...? ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు జగన్ కల్తీ లిక్కర్ గురించి మాట్లాడటం నూటికి నూరుశాతం ఒక్కటే. దేశంలోనే ఎక్కడా లేని విధంగా3500 కోట్ల స్కామ్ తో ప్రజల ప్రాణాలతో ఆడుకున్న ప్రభుత్వం మీది.మీ అక్రమార్జన కోసం నాణ్యత లేని జే బ్రాండ్స్‌తో వేలమంది ప్రాణాలు తీసి లక్షల మంది ఆరోగ్యాన్ని దెబ్బతీసి, అనేక కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేసిన జగన్ రెడ్డీ ఏ మొహం పెట్టుకుని మీ లిక్కర్ పాలసీని సమర్థించు కుంటావ్.? ప్రపంచ రాజకీయ చరిత్రలో మీలా ఇంత పచ్చి అబద్ధాలు ఆడే మరొక నాయకుడు ఉండడు ఉండబోడు. క్యాష్ అండ్ క్యారీ సిస్టమ్ తో జే బ్రాండ్ మద్యమే తాగాలనే కండీషన్ పెట్టి, వేల మంది ప్రాణాలను తీసి,లక్షల మందిని ఆస్పత్రి మంచమెక్కించిన జగన్ అన్నమీ బిడ్డమీ బిడ్డ అంటూ ప్రజలను ముంచావ్ మద్యం తయారీ, సరఫరా, అమ్మకం ఇలా అన్ని విభాగాలను నీ చేతిలో పెట్టుకుని వేలకోట్ల నోట్లకట్టలతో దంపు పెట్టుకున్న మీరా మాట్లా డేది.? నకిలీ మద్యం సమాచారం అందగానే దాడులు చేసింది, అరెస్టులు చేసింది మేమే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని సస్పెండ్ చేసింది మేమే.? ఇదీ చట్టం పట్ల, ప్రజారోగ్యం పట్ల మాకు ఉన్న చిత్తశుద్ధి. మద్యం విధానంలో ఒక పారదర్శకత తేవడమే కాక ప్రజలు కోరు కున్న మద్యం తాగే స్వేచ్ఛ, డిజిటల్ చెల్లింపులు ఎక్కడైనా తప్పు జరిగితే చర్యలు తీసుకోవడం కూటమి ప్రభుత్వ విధానం. అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికే రక్షణ లేదు: ఏఐటీయూసీ

విశాలాంధ్ర- బ్యూరో నెల్లూరు: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ అన్నారు నెల్లూరులోని ఏఐటియుసి కార్యాలయంలో మంగళవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై ఆర్‌ఎస్ఎస్ గుండా న్యాయవాది కిషోర్ రాకేష్ తన బూటు ను సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై విసిరివేయటం సారీ అయినా సరే కాదని కేవలం ఆయన మతోన్మాదులకు వ్యతిరేకంగా మనువాదానికి వ్యతిరేకంగా మాట్లాడాడు అనే ఉద్దేశంతోనే రాకేష్ ఆ పని చేశానని చెప్పుంటే కనీసం దీనిపైన కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులు దారుణమన్నారు. న్యాయమూర్తి పై దాడి చేసిన ఆర్ఎస్ఎస్ గూండా కిషోర్ రాకేష్ పై వెంటనే చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్, శాన్వాజ్, జిల్లా సమితి సభ్యులు శిరీష షాజహాన్ లు పాల్గొన్నారు.

యువత పార్టీని ముందుకు తీసుకెళ్లాలి: ఎంఎల్సీ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతోవర్క్ షాప్ నిర్వహించినపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పార్టీ బలోపేతమే లక్ష్యంగా అనుబంధ సంఘాలు పనిచేయాలని నేతలకు దిశా నిర్దేశించారు. పార్టీ కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేసి పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంగళవారం నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైస్సార్సీపీ నగర నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులతో వైస్సార్సీపీ సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. అనుబంధ సంఘాల అధ్యక్షులు డివిజన్ ఇంచార్జ్ లను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగ పనిచేయాలనిపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వారికి తెలియజేశారు.

మూడు సంవత్సరాలు తర్వాత ఎస్టీ సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - పొదలకూరు: పొదలకూరులో అనేక ఏళ్లుగా నివాసం ఉంటున్న ఎస్టీ కుటుం బాలకు వైసీపీ హయాంలో కుల ధ్రువీకరణ పత్రాల జారీని నిలిపివేసిన అధికారులు.అప్పటి ప్రజాప్రతినిధులను కలిసినా బాధితులకు జరగని న్యాయం. కూటమి ప్రభుత్వం వచ్చాక జిల్లాలోని అన్ని మండలాల్లో ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నాము అన్న సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ పొదలకూరులో నిలిపివేసిన ఎస్టీ సర్టిఫికెట్లు గురించి, కూటమి ప్రభుత్వం రాగానే తన దృష్టికి సమస్యను తెచ్చిన ఎస్టీలు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన సోమిరెడ్డి. విచారణ అనంతరం అర్హులందరికీ ఎస్టీ సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టిన అధికారులు. మొదటి విడతలో 100 మందికి పైగా జారీ అయిన సర్టిఫికెట్లను సోమిరెడ్డి చేతుల మీదుల మీదుగా అందుకున్న ఎస్టీలు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి తమకు సర్టిఫికెట్లు జారీ కాకుండా అడ్డుకున్నారని, తమ గోడును ఆలకించి సర్టిఫికెట్లు జారీ అయ్యేలా చర్యలు తీసుకున్న సోమిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన పొదలకూరు గిరిజన వాసులు.

చుండి ఆదర్శ పాఠశాలకు జిల్లా స్థాయి అవార్డు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని చుండి ఆదర్శపాఠశాలకు 2025 సంవత్సరానికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు కు జిల్లా స్థాయిలో చుండి ఆదర్శ పాఠశాల ఎంపిక అయినట్లు చుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం నెల్లూరుకలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో 2025స్వచ్ఛత అవార్డుల ప్రధానోత్సవంలోచుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతులమీదుగా ప్రశంచా పత్రంతో పాటు మెమెంటో అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణా రెడ్డి, జడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కి ధన్యవాదములు తెలియజేశారు.

ఎమ్మెల్యే సోమిరెడ్డి చొరవతో నేటి నుండి

ఎస్టీలకు ప్రత్యేక ఆధార్ క్యాంప్

విశాలాంధ్ర-మనుబోలు :మనుబోలు సచివాలయం-1 లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చొరవతో బుధ ,గురు ,శుక్ర మూడు రోజులపాటు ఎస్టీలకు ప్రత్యేక క్యాంపు నిర్వహించినట్లు మంగళవారం పంచాయతీ అధికారులు తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఆధార్ లేని ఎస్టీలు ఎవరు ఉండకూడదని ముఖ్య ఉద్దేశంతో ఈ ప్రత్యేక క్యాంపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మనుబోలు మండల వ్యాప్తంగా ఆధార్ లేని ఎస్టీలు ఈ మూడు రోజులు పాటు జరిగే ఆధార్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా అధికారులు సృష్టిలకు అవగాహన కల్పించాలని కోరారు. ఎస్టీల ఆధార్ క్యాంప్ కు ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే సోమిరెడ్డి కు మండల వ్యాప్తంగా ధన్యవాదాలు తెలుపుతున్నారు. అధికారులు ఆధార్ క్యాంపు కావాల్సిన ఏర్పాట్లను ముందు రోజే సిద్ధం చేశారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బ్రహ్మయ్య

కుటుంబానికి జనసైనికుల అండ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రోడ్డు ప్రమాద లో మృతి చెందిన జనసైనికుడు బ్రహ్మయ్య కుటుంబానికి 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన జనసేన జిల్లా పర్యవేక్షకులు,ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ గత నెలలో పేరమన వద్ద ఇసుక టిప్పర్ ప్రమాదంలో దారుణంగా మృతి చెందిన ఐదుమంది లో ఆత్మకూరు నియోజకవర్గం చెందిన జన సైనికుని కుటుంబానికి జనసేన నెల్లూరు జిల్లా నాయకులు ఆర్ధికంగాఆసరాగా నిలిచారు. మంగళవారంజనసేన పార్టీ నెల్లూరుజిల్లా కార్యాలయంలో మృతుని కుటుంబానికి 60 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వేములపాటి అజయ్ మాట్లాడుతూ జనసైనికుల మృతి పార్టీకి తీరని నష్టమని గతంలో వారికి పార్టీకి చేసిన సేవలుగురించి విన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులునూనె మల్లికార్జున యాదవ్, చిట్టమూరుప్రవీణ్ కుమార్‌రెడ్డి, సుందర్రా మిరెడ్డి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,కార్యాలయం ఇన్చార్జ్ జమీర్,దిశ కమిటీ మెంబర్ గజరాజు శాంతి, శివకృష్ణ శ్రీపతిరామ,చంద్ర శేఖర్, హరీష్, మృదుల పాల్గొన్నారు.

వ్యవసాయం మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు



విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, మరియు ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు ఆదేశాను సారం రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరెడ్డి ఆత్మకూరు రూరల్ మండలంలో ప్యాడి రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ మహిమలూరు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు.అదేవిధంగా మహిమలూరు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిరైతులు అందరికి అను కూలంగా ఉండేందుకు, దగ్గరలో ఉన్న ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ లోకి మార్చి, ఆ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొట్టి గుండాల బుజ్జి మరియు ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి మరియు ఎ యమ్ ఓ,స్థానిక టిడిపి నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

ఆర్‌సీఎం రూపాంతరణ

విశేష స్పందన

విశాలాంధ్ర-నెల్లూరు:ఆర్‌సీఎం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరిగే రూపాంతరణ యాత్ర 2025 లో భాగంగా అక్టోబర్ 7న ఆంధ్రప్రదేశ్ నెల్లూరులో జరిగిన రూపాంతరణ యాత్ర విజయవంతంగా ముగిసినట్టు ఆర్ సీఎంమేనేజింగ్ డైరెక్టర్ సౌరభ్ ఛబ్రా తెలిపారు. ఇక్కడ కమ్యూనిటీ సభ్యులు మరియు సహాయక కొనుగోలుదారులు ఉత్సాహభరితమైన వాతావరణం లో పాల్గొన్నారన్నారు. ఆర్సీఎం ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 లక్షలకు పైగా చురుకైన సహాయక కొనుగోలుదారులు ఉన్నారని, మరియు రాబోయే సంవత్సరాల్లో ఈ సంఖ్యను పెంచే ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంస్థ విస్తరించుకునే నెట్‌వర్క్ చక్కటి, తగిన ధరకు అందుబాటులో ఉండే ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్ మరియు స్వీయ ఆధారితత్వం కోసం స్థిరమైన అవకాశాలను సృష్టించే వేదికగా ఆర్ సీ ఎం పై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా, ఆర్‌సీఎం నెల్లూరు మరియు ఆంధ్రప్రదేశ్‌లో విభిన్న సమాజాల ప్రజలను శక్తివంతం చేయడంపై దృష్టి పెట్టిందని, మహిళలు, యువత, అన్ని వయసుల మరియు వర్గాల ఆశావహ వ్యాపారులకి సమాన అవకాశాలు సృష్టించడం ద్వారా ఆర్‌సీఎం జీవనాధారాలను బలపరచాలని, అభివృద్ధి ప్రయోజనాలు విస్తృతంగా పంచుకోవాలని లక్ష్యం పెట్టుకుందన్నారు. ఆర్‌సీఎం 25వ వార్షికోత్సవ వేడుకల భాగంగా జరిగిన యాత్ర 100 రోజులు కొనసాగుతున్న, 17,000 కిలోమీటర్ల దూరం, 75 నగరాలు మరియు 25 ప్రధాన కార్యక్రమాలను కవర్ చేస్తున్నదని చెప్పారు.నెల్లూరుకు జరిగిన యాత్రలో ఆర్‌సీఎం యొక్క ముఖ్య స్తంభాలు అయిన స్వస్థ (ఆరోగ్యం), సేవ (సేవాభావం), మరియు సంస్కారం (మూల్యాలు) పునఃస్వీకరించబడ్డాయని, ఆర్‌సీఎం వ్యవస్థ ద్వారా తమ జీవితాలను మార్చుచెందించిన మహిళ సాధకులు, యువ నాయకులు మరియు సమాజంలో మార్పు తీసుకువచ్చిన వ్యక్తుల ప్రేరణాత్మక ప్రయాణాలు ఈయాత్రలో వెలుగులోకి తీసుకుపోతున్నట్లు చెప్పారు. నగరంలో యాత్ర ముగిసినప్పుడు, ఆర్‌సీఎం ఇప్పటికే ఉన్న సహాయక కొనుగోలుదారులతో తమ బంధాన్ని మరింత బలపర చడంతో పాటు, పెరుగుతున్న నెట్‌వర్క్‌లో కొత్త సభ్యులను కూడా ఆహ్వానించిందని నెల్లూరు ప్రజలు యాత్రను అపార ఉత్సాహంతో స్వాగతించారు, వందలాది మంది గ్రాండ్ వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్‌సీఎం ప్రాంగేత్‌తో ప్రారంభమై, ఆర్‌సీఎం ప్రధాన సూత్రాలు మరియు లక్ష్యాలను తెలియజేసింది. తరువాత శారీరక ఫిట్‌నెస్ ప్రోత్సహించడానికి యోగా సెషన్ నిర్వహించబ డిందన్నారు. ఇటీవల విడుదలైన "మనసు వాచ కర్మణ - ఒక కర్మయోగి జీవనీ", ఆర్‌సీఎం స్థాపకుడు తిలోక్‌చంద్ ఛబ్రా జీవితం ఆధారంగా రాసిన పుస్తకం, ఈ కార్యక్రమంలో కీలక పాత్ర పోషించిందన్నారు.